# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం     తెలుగు దిన పత్రిక

సంపుటి : 01     సంచిక : 66     ప్రకాశం, శుక్రవారం 05- 12 - 2025     పేజిలు : 4     వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## ఎన్ బీసీసీ ఛైర్మన్ కె.పి మహాదేవ స్వామిని కలిసిన ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి




ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,ఢిల్లీ లో నేషనల్ బిల్డింగ్స్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ ఛైర్మన్ కేపీ మహాదేవస్వామి గను ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి నరసరావుపేట పార్లమెంట్ సభ్యులులావు శ్రీకృష్ణదేవరాయలు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా ఎన్బిసిసి కార్పొరేషన్ తరపున ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేకంగా ఒంగోలు అభివృద్ధి కోసం తమ వంతు సహకారాలను అందించాలని కోరారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,పట్టణం లోని పెద్ద బజారు లోఉన్న శ్రీ కోదండ రామాలయంలో పౌర్ణమి ప్రతి పౌర్ణమికి నిర్వహించే సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలో భాగంగా గురువారం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామి వారిని కన్నుల పండుగ అలంకరించారు. భక్తిశ్రద్ధలతో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అన్నప్రసాద వినియోగం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ మురారి శెట్టి వెంకట సుబ్బారావు, ఆలయ ప్రధాన కార్యదర్శి మురారిశెట్టి శ్రీనివాసులు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పోలినేని చెరువు ఏ హెచ్ గా ఏ ప్రవీణ్ నియామకము..



వలేటివారిపాలెం, క్రైమ్ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి, మండలంలోని మండలంలోని చు%శీ%డి సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న పశు సహాయకులు ఏ. ప్రవీణ్ ను పోలినేని చెరువు సచివాలయానికి డిప్యూటేషన్ పై నియమించామని ఎంపీడీవో వై. శంకర్రావు తెలిపారు. ఎంపీడీవోను అడిగిన అడిగిన వెంటనే నియమించారు.ఈ సందర్భంగా ఆయనకు గ్రామ ప్రజలు అభినందనలను తెలిపారు.

## అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి..

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్ ,గ్రామాలలో పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలపై అధికారులు దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావుఆదేశించారు. పట్టణంలోని విప్పగుంట రోడ్డులో డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రసంగాన్ని అధికారులతో కలిసి ప్రత్యక్షంగా వీక్షించారు.

పంచాయతీరాజ్ వ్యవస్థలో కీలక మార్పులకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారని, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను ప్రారంభిస%శీ% చారని అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, సమస్యల పరిష్కారానికి ఈ కార్యాలయం అనుసంధానంగా పనిచేస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి కట్టుబడి ఉందని చెప్పారు. గత వైసిపి ప్రభుత్వం పంచాయితీలకు వచ్చిన నిధులను దారి మళ్లించడం ద్వారా, గ్రామాలలో ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని విమర్శించారు. సర్పంచులు పవర్ లేని పాలకులుగా మిగిలిపోయారని అన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 15వ ఆర్థిక సంఘం నిధులను నేరుగా పంచాయతీల ఖాతాల్లో జమ చేసిందన్నారు. ఆ నిధులను ప్రజలకు ఉపయోగపడేలా ఖర్చు పెట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించాలని, ఒక్కోసారి రూల్స్ ను కూడా పక్కనపెట్టి సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురాకుండా, విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా పనిచేయాలని అధికారులను హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో డి.డి.ఓ రాంబాబు, డి.ఎల్.పి.ఓ కృష్ణమోహన్, ఇంచార్జి ఏపిడి బాబురావు, కందుకూరు ఎంపీడీవో రత్నకుమారి లింగసముద్రం ఎంపీడీవో కట్ట శ్రీనివాసరావు, వలేటివారిపాలెం ఎంపీడీవో శంకర్రావు, ఉలవపాడు ఎంపీడీవో సురేష్, గుడ్లూరు ఎంపీడీవో శ్రీనివాసరావు, కొండాపురం ఎంపీడీవో ఆదినారాయణ, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ రమేష్, పంచాయతీరాజ్ చంద్రమౌళి, కందుకూరు మండలం ఎంపీపీ ఇంటూరి సుశీల, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, గంగవరపు బ్రహ్మయ్య, మన్నం శ్రీనివాసరావు, కామినేని నాగేశ్వరరావు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రూముల నిర్మాణంలో ఎమ్మెల్యే ఇంటూరి కృషి.. ఎం ఎల్ ఏ ఇంటూరి



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు , శ్రీ అంకమ్మ తల్లి దేవాలయ రూముల నిర్మాణంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కృషి మరువలేనిదని ఆలయ పునర్నిర్మాణ నిర్మాణ కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావు, మంచిరాజు వెంకట మురళీమోహన్ అన్నారు.

కందుకూరు గ్రామ దేవత భక్తుల పాలిట కొంగుబంగారమైన శ్రీ శ్రీ శ్రీ అంకమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణం అత్యంత సుందరంగా మనోహరంగా ఆధ్యాత్మికత తో భక్తుల హృదయాలను తాకే విధంగా రూపుదిద్దుకుంది. అంతేకాకుండా శ్రీ అంకమ్మ తల్లి దేవాలయానికి అనుబంధంగా అనివేటి మండప నిర్మాణ పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయి. దాతల సహకారంతో పనులు శరవేగంగా జరుగుతున్నాయి. శ్రీ అంకమ్మ తల్లి దేవాలయానికి శాశ్వత ఆదాయం సమకూర్చే విధంగా రూముల నిర్మాణానికి బహిరంగ వేలం నిర్వహించిన సంగతి తెలిసిందే. రూముల నిర్మాణానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా అత్యంత సుందరంగా రూపుదిద్దుకున్నాయి. ఈ రూముల నిర్మాణంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అందించిన సహాయ సహకారాలు మరువలేమని శ్రీ అంకమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావు, మంచిరాజు వెంకట మురళీమోహన్ లు అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్వగృహంలో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. మొదటి నెల 18 రూముల అద్దె 2,03,500 రూపాయల ఆదాయం జమ అయినట్లు పునర్నిర్మాణ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ అంకమ్మ తల్లి దేవాలయ కార్య నిర్వహణ అధికారి కార్తీక్ తదితరులు ఉన్నారు.

## వృద్ధురాలు సమస్య పరిష్కరించిన పెద్దారవీడు ఎస్సై వి. సాంబశివయ్య






క్రైమ్ కౌంటర్ న్యూస్.. ప్రకాశం జిల్లా... వృద్ధుల భద్రత కోసం ప్రత్యేక చొరవ,ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి వృద్ధురాలి సమస్యను తీర్చాలని ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్. ఆదేశాలతో మేరకు వృద్ధురాలు సమస్య పరిష్కరించిన పెద్దారవీడు ఎస్సై వి. సాంబశివయ్య

పెద్దారవీడు మండలం గుండం చర్ల గ్రామానికి చెందిన దూదేకుల పెద్ద పీరమ్మ (80 సంవత్సరాలు, %ు/శీ% లేట్ కాశయ్య) వృద్ధాప్యం చేత మంచానికి పరిమితమై ఉండగా, ఆమెను కోడలు దూదేకుల బీజమ్మ పట్టించుకోకపోవడం, తరచూ దురుసుగా ప్రవర్తించడం, కుమారుడు దూదేకుల కాశిం వీరా కూడా సకాలంలో చూసుకోకపోవడం వల్ల ఆమె తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు “మీకోసం” కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., కి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన వెంటనే జిల్లా ఎస్పీ , స్పందించి, పెద్దారవీడు ఎస్సై వి. సాంబశివయ్య ,కి వెంటనే వృద్ధురాలు ఉన్న చోటుకు వెళ్లి సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.

పెద్దారవీడు పోలీస్ స్టేషన్ ఎస్సై వి. సాంబశివయ్య గుండం చర్ల గ్రామానికి వెళ్లి వృద్ధురాలు పెద్ద పీరమ్మను కలిసారు. ఆమె సమస్యలను పూర్తిగా తెలుసుకుని, ఆమెను ఇబ్బందులకు గురి చేస్తున్న కోడలు బీజమ్మకు మరియు కుమారుడు కాశిం పీరాకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగినది. వృద్ధులను సంరక్షించడం కుటుంబ సభ్యుల బాధ్యత అని వారికి హెచ్చరికలు జారీ చేశారు. సీనియర్ సిటిజన్ రక్షణ చట్టాల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకుంటామని వారికి తెలియజేశారు. కౌన్సిలింగ్ అనంతరం వృద్ధురాలి కొడుకు, కోడలు ఇకమీదట ఆమెను జాగ్రత్తగా చూసుకుంటామని హామీ ఇచ్చారు.వృద్ధురాలి సమస్యలను తీర్చేందుకు ముందుకు వచ్చిన జిల్లా ఎస్పీ , మానవీయ ధోరణిని స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.వృద్ధులు, మహిళలు, చిన్నారులపై ఎలాంటి అఘాయిత్యాలు జరిగినా చర్యలు తీసుకుంటామని, అలాగే శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని జిల్లా ఎస్పీ . స్పష్టం చేశారు....

## గిద్దలూరులో పేద విద్యార్థులపై ఫీజుల భారం



**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా ....** గిద్దలూరు పట్టణంలో గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. రాచర్ల గేట్ వద్ద ప్రారంభమైన ర్యాలీ తహసీల్దార్ కార్యాలయం వరకు సాగింది. అనంతరం విద్యార్థి నాయకులు స్థానిక తహసీల్దార్ ఆంజనేయ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు లేని నేపథ్యంలో ప్రైవేట్ కళాశాలలు పేద విద్యార్థులపై భారీ ఫీజులతో భారం మోపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేద కుటుంబాలకు విద్య అందుబాటులో ఉండేలా ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 'తల్లికి వందనం' పథకం అర్హత కలిగిన ప్రతి విద్యార్థికి వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మార్కాపురం మెడికల్ కళాశాలను పూర్తిగా ప్రభుత్వ నిర్వహణలో కొనసాగించాలని కూడా వినతిలో విజ్ఞప్తి చేశారు...

## మెగా పీటీఎం. 3.0 కు ఎమ్మెల్యే ఐఎన్ఆర్ కు ఆహ్వానం..

బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. ద్వారకా రాణి



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు ,**బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరగనున్న మెగా పిటిఎం. 3.0. కార్యక్రమానికి విచ్చేసి, విద్యార్థినిలకు మార్గ నిర్దేశకత్వం చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయిని ద్వారకా రాణి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు గురువారం సాయంత్రం మర్యాదపూర్వకంగా ఆహ్వాన పత్రంను అందజేశారు.

## ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రతిభకు అంతర్జాతీయ వేదికలో ఘన గౌరవం





**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**డేటా విజ్ఞానం, యంత్ర అధ్యయనం రంగాల్లో మరోసారి ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల పేరు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్ఠ పొందింది.అన్నమాచార్య విశ్వవిద్యాలయం, రాజంపేట ఆధ్వర్యంలో నిర్వహించిన ఏడవ అంతర్జాతీయ సదస్సు %-% డేటా విజ్ఞానం, యంత్ర అధ్యయనం అనువర్తనాలు %-% రెండు వేల ఇరవై ఐదులో ఈ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను ప్రతిష్ఠాత్మక వేదికపై చాటుకున్నారు.కృత్రిమ మేధస్సు విభాగం తృతీయ సంవత్సరం విద్యార్థినులు మహిత, అమృత, అలాగే కంప్యూటర్ శాస్త్రం విభాగం ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఎం.ఆర్.కె.ఎస్. ప్రసాద్ కలిసి రూపొందించిన పరిశోధన పత్రం సదస్సులో ఆమోదం పొందింది.పరిశోధన ఆల్గోరిథము సి.ఎం.పీ/పి.ఇ.ఆర్.టి విధానాల ఆధారంగా అత్యల్ప మార్గం ప్రాజెక్టు మెరుగుదలపై తులనాత్మక అధ్యయనం" అనే శీర్షికతో సమర్పించిన ఈ పరిశోధన పత్రం ప్రపంచ స్థాయిలో పేరుపొందిన స్ప్రింగర్ ప్రచురణలలో ముద్రణకు ఎంపిక కావడం విశేషం. ఈ పత్రానికి అంతర్జాతీయ గుర్తింపు సంఖ్య లభించింది.విద్యార్థులకు పరిశోధన మార్గనిర్దేశం అందించిన పరిశోధన అభివృద్ధి విభాగాధిపతి డాక్టర్ లక్ష్మణరావు ఈ అధ్యయనం ప్రాజెక్టుల మెరుగుదలలో కీలకమైన శాస్త్రీయ విలువను కలిగి ఉందని పేర్కొన్నారు.

ఈ విజయంపై కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కె. విజయ్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ డాక్టర్ చదలవాడ రవి కుమార్ విద్యార్థులను మరియు పరిశోధన విభాగాన్ని అభినందిస్తూ"అంతర్జాతీయ గుర్తింపు మా కళాశాల పరిశోధన నాణ్యతకు నిదర్శనం. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని శాస్త్రీయ ఆవిష్కరణలు వెలువడాలి" అని అన్నారు.ఈ సాధనతో కళాశాల, అధ్యాపక వర్గం, విద్యార్థుల భవిష్యత్తుకు మరొక గర్వకారణం చేరింది.







**క్రైమ్ కౌంటర్ న్యూస్....ప్రకాశం జిల్లా....** మార్కాపురం పట్టణంలోని దేవరాజు గట్టు సమీపంలో గల సద్గురు శ్రీశ్రీ కాశి నాయన ఆశ్రమం 30 వ ఆరాధన మహోత్సవ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు రామిరెడ్డి ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల స్థాయి పెద్ద సైజు బండ లాగుడు ఎడ్ల పందాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఎడ్ల పందాలు తిలకించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు....

## నిజాయితీ గల ఆటో డ్రైవర్



**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా...** మార్కాపురం పట్టణంలో ఆటో నడుపుతున్న పటాన్ మహబూబ్ ఖాన్ అతను పుత్తూరు హాస్పిటల్ వద్ద దొరికిన సుమారు 50 వేల రూపాయల విలువ కలిగిన సెల్ ఫోను పోలీస్ స్టేషన్ నందు అప్పగించి తిరిగి సెల్ఫోన్ ఓనర్ కి అప్పగించుటలో నిజాయితీ కనపర్చినందున ఎస్ఐ , పఠాన్ మహబూబ్ ఖాన్ నీ అభినందించారు.

## పోక్సో కేసు త్వరితగతిన పరిష్కరించాలి

ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్..... ప్రకాశం జిల్లా....** పోలీస్ అధికారులతో ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు.

నాణ్యమైన దర్యాప్తుతో గ్రేవ్ కేసులను త్వరితగతిన ఛేదించాలని, గుడ్ ట్రయల్ మానిటరింగ్ దోషులుగా నిరూపించి శిక్షలు శాతం పెంచేలా శ్రమించాలన్నారు. జిల్లాలో మత్తు పదార్థాల ఉనికి లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాపర్టీ నేరాల కట్టడి చేస్తూ రికవరీ శాతం పెంచేలా కృషి చేయాలన్నారు. ఫోక్సో కేసు ల విచారణ వేగవంతం చేయాలని, నిర్ణీత సమయంలో విచారణ పూర్తిచేసి

బాధితులకు న్యాయం చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్ఫోర్స్మెంట్ పెంచి చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయాలన్నారు.

ఎవీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

దర్యాప్తులో ఉన్న శారీరక నేరాలు, దొంగతనం, గంజాయి. ఇతర గ్రేవ్ కేసులు, కేసుల గుడ్ ట్రయల్ మానిటరింగ్, ఎన్ఫోర్స్మెంట్ రోడ్డు ప్రమాదాలు తదితర అంశాలపై జిల్లా పోలీస్ కార్యాలయ నుంచి ఒంగోలు, దర్శి, కనిగిరి, మార్కాపురం సబ్ డివిజన్ల డీఎస్పీ, సీఐ, ఎస్సైలతో జిల్లా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి ఆయా కేసుల సత్వర పరిష్కారంకు దోహదపడే విధంగా తగిన సూచనలు, మార్గదర్శకాలు జారీ చేశారు.

ఈ సమావేశంలో గ్రేవ్ కేసుల్లో విచారణ వేగవంతం చేయాలని, సమగ్ర దర్యాప్తు చేపట్టి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ముద్దాయిలను అరెస్ట్ చేసే విధంగా, తగిన సాక్ష్యాధారాలతో కోర్టులో నిర్ణీత చేయడంతో పాటు, కేసుల్లో శిక్షాశాతం పెంచేందుకు ఎక్కువ కృషి చేయాలని సూచించారు. సంవత్సరం ముగింపు సందర్భంగా పెండింగ్ కేసులను త్వరితగతంగా తగ్గించాలన్నారు. రానున్న లోక్ అదాలత్ లో రాజీ పడదగిన కేసులను లిస్టు అవుట్ చేసి, ఎక్కువ కేసులను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.....

## ఏపీలో ఎస్‌హెచ్‌జీలు నిర్వహిస్తున్న మైక్రో ఎంటర్‌ప్రైజెస్ ఎన్ని?

### నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్న

**నెల్లూరు కంచర్ల మల్లికార్జున్ రావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాలు నిర్వహిస్తున్న మైక్రో ఎంటర్ ప్రైజెస్ ఎన్నని, ముఖ్యంగా నెల్లూరులో ఎన్ని ఎంటర్‌ప్రైజెస్ ఉన్నాయని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆరా తీశారు. రాష్ట్రమంతటా స్వయం సహాయక సంఘాలు ఉత్పత్తి చేసే వస్తువుల మార్కెట్ లింకేజీలపై ప్రభుత్వం ఏవైనా అంచనాలు నిర్వహించిందా అని ప్రశ్నించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం సాంప్రదాయ పరిశ్రమల పునరుద్ధరణ నిధి పథకం వంటి పథకాల కింద స్వయం సహాయక సంఘాల నేతృత్వంలోని సంస్థలకు మద్దతుగా కేటాయించిన నిధుల వివరాలను కోరారు. అలాగే రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాలకు అందుతున్న డిజిటల్, ఆర్థిక అక్షరాస్యత శిక్షణ, అందుకోసం కేటాయించిన నిధుల వివరాలను ఆరా తీశారు.ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి సుశ్రీ శోభా కరండ్లాజే లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఎంఎస్ఎంఈ పరిశ్రమల రిజిస్ట్రేషన్ కోసం ఉద్యమ్ రిజిస్ట్రేషన్ పోర్టల్ ను 01.07.2020న ప్రారంభించామని, అప్పటి నుంచి నవంబర్ 30, 2025 నాటికి ఉద్యమ్ పోర్టల్లో ఆంధ్రప్రదేశ్ లో ఎస్ హెచ్ జి ల తరఫున 1,30,171 మైక్రో ఎంటర్ప్రైజెస్ నమోదు అయ్యాయని తెలిపారు. ఇక నెల్లూరులో 5,198 మైక్రో ఎంటర్‌ప్రైజెస్ నమోదు అయ్యాయన్నారు.గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ తెలిపిన వివరాల మేరకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం(%ాజు ాా%) దీనదయాళ్.. అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కింద విస్తృతమైన క్షేత్ర అధ్యయనాలను నిర్వహించిందని చెప్పారు. దీని ద్వారా ఇ-కామర్స్, ఎస్ ఏ ఆర్ ఏ ఎస్ ప్రదర్శనలు, ఇతర మార్కెటింగ్ మార్గాల ద్వారా అమ్మకాలను ప్రోత్సహించడానికి, విక్రేతలను గుర్తించడానికి ఇది ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటివరకు ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్) ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లో రాష్ట్రంలో 12864 మంది విక్రేతలు 31466 ప్రోడక్ట్స్‌కు రిజిస్టర్ చేసుకోగా 7114 మంది ఆన్‌బోర్డ్ అయ్యారని చెప్పారు. ఇక నెల్లూరు జిల్లాలో 541 మంది 1427 ప్రోడక్ట్స్ రిజిస్టర్ చేసుకోగా.. 260 మంది ఆన్‌బోర్డ్ అయినట్లు చెప్పారు. ఖాదీ ,గ్రామీణ పరిశ్రమల కమిషన్ ద్వారా ఎం ఎస్ ఎం ఈ మంత్రిత్వ శాఖ.. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమంను అమలు చేస్తోందని, వ్యవసాయేతర రంగంలో కొత్త సూక్ష్మ సంస్థలను స్థాపించడంలో, భావి వ్యవస్థాపకులకు సహాయం చేయడం ద్వారా ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను కల్పించే ఉద్దేశంతో ఈ పథకం అమలవుతోందని చెప్పారు. పిఎంఈజీపి కింద గ్రామీణ ప్రాంతాల్లో ప్రాజెక్టు వ్యయంలో 25% పట్టణ ప్రాంతాల్లో 15% మార్జిన్ మనీ సబ్సిడీని అందిస్తున్నారని చెప్పారు. ప్రత్యేక కేటగిరీకి గరిష్ట వ్యయం తయారీ రంగంలో అయితే రూ. 50 లక్షలు, సేవా రంగంలో రూ. 20 లక్షలకు పెంచారని పేర్కొన్నారు. సాంప్రదాయ పరిశ్రమల పునరుత్పత్తి కోసం నిధుల పథకం అనేది చేతివృత్తులవారి ఆదాయాల పెరుగుదల కోసం విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేయడానికి ఉద్దేశించిన పథకమని చెప్పారు. ఈ పథకంలో ఎస్హెచ్ జి వి సంస్థలకు ప్రత్యేక నిబంధన లేదని పేర్కొన్నారు.

ఎమ్మెస్ ఎం ఇమంత్రిత్వ శాఖ.. తన క్షేత్ర కార్యాలయాల ద్వారా ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల ప్రయోజనాలపై రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఎమ్మెస్ ఎం ఈ/పరిశ్రమ విభాగాలు, బ్యాంకులు, ఇతర ఎమ్మెస్ ఎం ఈ వాటాదారుల సమన్వయంతో వర్క్‌షాప్‌లు, మీడియా, సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా అనేక అవగాహన ప్రచారాలను నిర్వహిస్తుందని చెప్పారు. దీని ద్వారా మహిళలతో సహా వాటాదారుల భాగస్వామ్యం పెరుగుతుందని, ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలు, బ్యాంకుల గ్రామీణ శాఖల ద్వారా ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు.











**క్రైమ్ కౌంటర్ న్యూస్ .. ప్రకాశం జిల్లా...**మార్కాపురం సబ్ జైల్ ను ప్రకాశం జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ షేక్ ఇబ్రహీం షరీఫ్ తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా వంటశాల, స్టోర్ రూమ్, ఖైదీలు ఉండే గదులను పరిశీలించారు. ఖైదీల యొక్క స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. న్యాయ సహాయం కావలసినవారు మండల లీగల్ సర్వీస్ అథారిటీ ని సంప్రదిస్తే ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఖైదీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఉషశ్రీ, మండల లీగల్ సర్వీస్ అథారిటీ సూపర్డెంట్ లక్ష్మీనారాయణ పి ఎల్ వి షేక్ బాషా కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....

# కామినేని విజయ ప్రస్థానంలో మరో కీలక మైలురాయి.





క్రైమ్ కౌంటర్ న్యూస్... కామినేని విజయ ప్రస్థానంలో మరో కీలక మైలురాయి.పదేళ్లలో అత్యధిక సక్సెస్ రేటుతో 15 వేల కార్డియాలజీ, కార్డియోథోరాసిక్ చికిత్సలు. క్లిష్టమైన కేసుల్లోనూ అత్యంత నైపుణ్యంతో చికిత్సలు. అవసరమైన సందర్భాల్లో 45 నిమిషాల్లోగా ప్రైమరీ యాంజియోప్లాస్టీ అనుభవజ్ఞులైన వైద్యులు, అత్యాధునిక సాంకేతిక సంపత్తితో అద్వితీయ ఫలితాలు విజయవాడ: కామినేని హాస్పిటల్స్ విజయ ప్రస్థానంలో మరో కీలక మైలురాయిని అధిగమించింది. గత పది సంవత్సరాలుగా గుండె చికిత్సల్లో అత్యుత్తమ సేవలను అందిస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని నెలకొల్పిన కామినేని కార్డియాలజీ విభాగం.. అత్యధిక సక్సెస్ రేటుతో 15 వేలకు పైగా కార్డియాలజీ, కార్డియోథోరాసిక్ ప్రొసీజర్లను పూర్తి చేసింది. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని, నగరంలోని ఇంద్రప్రస్థ హొటల్లో గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రముఖ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎంఎస్ఎన్ పవన్ కుమార్ మాట్లాడుతూ, కామినేని హాస్పిటల్స్‌లో గుండె సమస్యల చికిత్సల్లో అరుదైన ఘనతను సాధించామని అన్నారు. గడచిన దశాబ్ద కాలంలో అత్యధిక సక్సెస్ రేటుతో 15 వేల ప్రొసీజర్లను పూర్తి చేయడం ప్రత్యేకంగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. “గుండెపోటు వచ్చిన వారు, తీవ్రమైన ఛాతి నొప్పితో వచ్చిన వారు, మల్టిపుల్ బ్లాకేజీలు ఉన్న రోగులు%ెూ% ఇలా ఎవరి పరిస్థితి ఎంత క్లిష్టంగా ఉ న్నా, మా బృందం వెంటనే స్పందించి సరైన చికిత్స అందిస్తుంది. అందుకే అనేక ప్రాణాలు రక్షించగలిగాం” అని డాక్టర్ పవన్ కుమార్ తెలిపారు. “కార్డియాలజీ విభాగంలో ముగ్గురు అనుభవజ్ఞులైన కార్డియాలజిస్టులు, ఇద్దరు కార్డియోథోరాసిక్ సర్జన్ల బృందం రౌండ్ ది క్లాక్ సేవలు అందిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రతి క్షణం కీలకమే అవుతుంది. కాబట్టి, రోగి ఆసుపత్రికి వచ్చి చేరిన వెంటనే ఈసీజీ, ట్రోపో టెస్ట్, ఈకో వంటి పరీక్షలు చేసి సమస్యను త్వరగా గుర్తిస్తున్నారు. అవసరమైన సందర్భాల్లో పేషెంట్ రాగానే 45 నిమిషాల్లోపే ప్రైమరీ యాంజియోప్లాస్టీ నిర్వహిస్తున్నాం. అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు, అత్యాధునిక సాంకేతిక సంపత్తి అందుబాటులో ఉండటంతో అద్వితీయ ఫలితాలను సాధిస్తున్నాం” అని డాక్టర్ పవన్ కుమార్ వెల్లడించారు. కఠినమైన కేసుల్లో టీమ్ వర్క్ ద్వారా మంచి ఫలితాలు సాధిస్తున్నామని చెప్పారు. ప్రతీ కేసునీ ప్రత్యేకంగా చూస్తామనీ.. అత్యవసర సమయాల్లో సత్వరమే చికిత్సలందిస్తూ అత్యధిక విజయశాతాన్ని నమోదు చేయగలిగామని డాక్టర్ పవన్ కుమార్ తెలిపారు. అనంతరం, కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ సురేష్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో అన్ని వయసుల వారిలో గుండె సమస్యలు పెరుగుతున్నాయని, ముఖ్యంగా యువతలో హార్ట్ అటాక్ కేసులు ఎక్కువవుతున్నాయని అన్నారు. ఆహారపు అలవాట్లు, ఒత్తిడి, నిద్రలేమి, ధూమపానం, వ్యాయామం లేకపోవడం వంటి కారణాల వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతోందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో కచ్చితమైన పరీక్షలు, సత్వర చికిత్స ఎంతో కీలకమని ఆయన చెప్పారు. కామినేని హాస్పిటల్స్‌లో అత్యాధునిక ప్రమాణాలతో రూపొందించిన క్యాత్ ల్యాబ్, ల్యామినర్ ఫ్లో ఆపరేషన్ థియేటర్లు, కార్డియాక్ ఐసీయూలు ఉన్నాయని, ఇవన్నీ అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించబడినట్లు తెలిపారు. మరో కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ భరత్ మాట్లాడుతూ.. శస్త్రచికిత్సల్లో అత్యాధునిక టెక్నాలజీ వినియోగంతో చికిత్సానంతరం రోగులు వేగంగా కోలుకోగలుగుతున్నారని అన్నారు. ఓపెన్ హార్ట్ సర్జరీలు, వాల్వ్ రీప్లేస్‌మెంట్, బైపాస్ సర్జరీలు, బాల్య హృదయ సమస్యల శస్త్రచికిత్సలను కూడా అత్యంత విజయవంతంగా నిర్వహిస్తున్నామని డాక్టర్ భరత్ తెలిపారు. ఈ విజయంలో భాగస్వాములైన కార్డియాక్ విభాగం వైద్య బృందం, సిబ్బందిని కామినేని హాస్పిటల్స్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ఆర్ఎస్ వర్ధన్ అభినందించారు. గుండె వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచడానికి సామాజిక కార్యక్రమాలు, ఉచిత హెల్త్ క్యాంపులు, స్క్రీనింగ్ ప్రోగ్రామ్‌లు నిర్వహిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ అర్చన, క్లస్టర్ హెడ్ పి. సునీల్ కుమార్, మార్కెటింగ్ హెడ్ రమణారావు తదితరులు పాల్గొన్నారు....

# ఆ మాజీ మంత్రులకు సీట్ల సర్దుబాటు జగన్ కు కష్టమే

క్రైమ్ కౌంటర్ న్యూస్ జగన్మోహన్ రెడ్డి( వైస్ పార్టీ పూర్తి ఫోకస్ పెట్టారు. అయితే ఆయన ఇప్పుడు కొందరు మాజీ మంత్రుల విషయంలో కఠినంగా ఉ న్నారు. పాత స్థానాలు ఇచ్చే అవకాశం లేదని.. తాను సూచించిన చోటకు వెళ్లాల్సిందేనని తేల్చి చెబుతున్నారు. అయితే ఇదివరకు పరిస్థితి ఉంటే అధినేత చెప్పిన మరుక్షణం వెళ్లేవారు. కానీ ఆయన మాజీ ముఖ్యమంత్రి అయ్యారు. ఆపై క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో తాము వెళ్లలేమని మాజీ మంత్రులు మొండికేస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలకు ముందు ఇలానే చెప్పి పంపించారని.. ఇప్పుడు కూడా మాపై ప్రయోగాలు ఏంటి అని మాజీ మంత్రులు అధినేతను ప్రశ్నిస్తున్నారు. ఇలా అయితే పార్టీలో కొనసాగలేమని చెబుతున్నారు. అయితే ఈ పరిస్థితి ఎదుర్కొంటున్న మాజీ మంత్రులు కూటమి పార్టీల్లో చేరలేరు. ఎందుకంటే వీరంతా అధినేత జగన్మోహన్ రెడ్డికి వీర విధేయులు. ప్రత్యర్థులపై చెలరేగిపోయేవారు. అందుకే వీరిని తీసుకునేందుకు ఏ పార్టీ కూడా ముందుకు రావడం లేదు. వైసీపీలో ఉండలేక వీరంతా రాజకీయ సన్యాసం చేసుకునేందుకు సిద్ధపడుతున్నారని తెలుస్తోంది.

సొంత నియోజకవర్గంలో నో ఛాన్స్.. నెల్లూరు అంటే గతంలో గుర్తుకొచ్చే పేరు అనిల్ కుమార్ యాదవ్ అటువంటి అనిల్ ఇప్పుడు నెల్లూరు జిల్లాలో అనామకుడు. కనీసం పరిగణలో కూడా లేరు. రెండుసార్లు నెల్లూరు సిటీ నుంచి గెలిచిన ఆయన మొన్నటి ఎన్నికల్లో నరసాపురం ఎంపీ స్థానానికి పోటీ చేసి దారుణంగా ఓడిపోయారు. ఆయన ఇప్పుడు తిరిగి నెల్లూరు సిటీని కోరుకుంటున్నారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం రకరకాల పేర్లు చెప్పి అక్కడకు వెళ్లాలని సూచిస్తున్నారు. అటు ప్రకాశం, ఇటు గుంటూరులో సీట్లు ఇస్తామని చెబుతుండడంతో చాలా ఆవేదనతో ఉన్నారు అనిల్ కుమార్ యాదవ్. నెల్లూరు సిటీ ఇస్తే రాజకీయాలు చేస్తా.. లేకుంటే మానుకుంటా అన్నట్టు ఉన్నారు పక్క రాష్ట్రంలో వ్యాపారాలు చేసుకుని అప్పుడప్పుడు వచ్చి రాజకీయ నిమరులు చేసి వెలిపోతున్నారు. రాజకీయ విమర్శలు చేసి వెళ్లిపోతున్నారు.



అయ్యో విడదల రజిని మరో మాజీ మంత్రి విడదల రజిని పరిస్థితి కూడా అలానే ఉంది. 2019 ఎన్నికలకు ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి చిలకలూరిపేట టికెట్ కొట్టేశారు. ఎమ్మెల్యే అయిపోయారు కూడా. తరువాత మంత్రి అయ్యారు. ఒక సిట్టింగ్ మంత్రిగా ఉంటూ ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్నారని చెప్పి జగన్ ఆమెను గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి పంపించారు. అయితే అక్కడ ఆమె దారుణంగా ఓడిపోయారు. తిరిగి చిలకలూరిపేట వచ్చి రాజకీయాలు చేసుకుంటున్నారు. కానీ ఆమెను ఇప్పుడు రేపల్లె వెళ్ళమంటున్నారు జగన్మోహన్ రెడ్డి. ఉంటే చిలకలూరిపేటలో రాజకీయం చేస్తాను తప్ప తాను రేపల్లె వెళ్లను అని తేల్చేస్తున్నారు రజని. ఆమె కూడా కూటమి పార్టీలో చేరలేక రాజకీయ సన్యాసమే శరణ్యం అని భావిస్తున్నారు. అయితే ఒక్క ఇద్దరు మాజీ మంత్రులే కాదు. అంబటి రాంబాబు, గుడివాడ అమర్నాథ్, జోగి రమేష్ లాంటి వారు సైతం ఇష్టం లేని నియోజకవర్గాల్లోనే కొనసాగుతున్నారు. అయితే ఇక్కడ ఒకటి గమనించుకోవాలి. ఈ నేతలంతా జగన్మోహన్ రెడ్డికి అత్యంత విధేయులే. విధేయత చూపిన వారికి నచ్చిన పని చేయాలే కానీ.. ఇలా తమపై ప్రయోగం చేయడం ఏంటనేది వీరి వాదన.....

# పొగాకు నారు యాజమాన్యంపై శిక్షణ కార్యక్రమం



లింగ సముద్రం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,విశ్వనాథ పురం లో పొగాకు నారుమడుల యాజమాన్యం, పొగాకు రైతులు నాట్లు సమయంలో పాటించవలిసిన యాజమాన్య పద్ధతులు గురించి నిర్వహించిన శిక్షణ కార్యమం లో కందుకూరు రెండవ వేలం కేంద్రం నిర్వహణాధికారిచంద్ర శేఖర్ మాట్లాడుతూ పొగాకు నారు, పంటపై మాగుడు, నారుకుళ్లు తెగుళ్లు ఆశించకుండా కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును 20 గ్రాములు, ప్లాంటామైసిన్ మందును ఒక గ్రాము నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. అమిష్టర్ మందును పది మిలీ. పది లీటర్ల నీటిలో కలిపి పిచికారీచేయాలన్నారు.సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ రాజ గోపాల్ మాట్లాడుతూ పొగాకు రైతులు అందరూ అంతర్జాతీయ పొగాకు మార్కెట్ ను దృష్టిలో పెట్టుకొని అందరూ మంచి యాజమాన్య పద్ధతులు పాటిస్తూ తక్కువ విస్తీర్ణం లో ఎక్కువ నాణ్యమైన పొగాకు పండించాలి అని సూచించారు.ఈకార్యక్రమంలో ఐటీసీ మేనేజర్ గోలి వెంకటేష్ , జీపీఐ మేనేజర్ ఉన్న%శీ% శ్రీనివాస్ , రామ కృష్ణ క్షేత్ర సహాయకులు, నాగేంద్ర, రవీంద్ర, సిసింద్రీ విశ్వనాథపురం గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధన లనుపాటించాలి.. ఆర్ టి ఓ నాగలక్ష్మి



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, గాయత్రి డిగ్రీ కళాశాల లో ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీ నాగలక్ష్మి ఆధ్వర్యంలో కందుకూరు నియోజకవర్గ పరిధిలోని స్కూల్, కాలేజీ బస్సుల డ్రైవర్ సోదరులకు రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమ%శీ% గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టీవో టీవీ నాగలక్ష్మి గ డ్రైవర్ సోదరులకు ఈ మధ్యకాలంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వారికి వినూత్నంగా కథ పాటల రూపంలో ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వారికి అర్థమయ్యేలా వివరించారు. డ్రైవర్లు పిల్లలు బస్సు దిగిన తర్వాత సురక్షితంగా రోడ్డు దాటారా లేదో చూసుకున్న తర్వాత మాత్రమే బస్సులు డ్రైవ్ చేయాలని తెలియజేశారు. విద్యార్థి దశ నుంచి రహదారి భద్రత పై అవగాహన కలిగి ఉండాలని ప్రమాదంలో బారిన పడకుండా ఉండాలని ప్రభుత్వం వారు ప్రతి కళాశాల వద్దకు వెళ్లి రహదారి భద్రతపై అవగాహన కల్పించాలని సదుద్దేశంతో కార్యక్రమం చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ జె అనిల్ కుమార్ , డ్రైవర్లు ఆ డ్రైవ్ చేయడానికి ముందు ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్ యొక్క ఉపయోగించే విధానాన్ని ఫైర్ సిలిండర్ హ్యామర్ యొక్క వినియోగ ఉపయోగాన్ని పిల్లలకు తెలియచేయాలని, ఎక్కువమంది డ్రైవర్లు వాహనం నడుపు సమయంలో ఒక్క చేత్తో స్టీరింగ్ ను వాడటం గమనించడం జరిగింది అలా వాహనం నడుపుట వల్ల వాహనం అదుపు తప్పి ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉ న్నాయన్నారు. అదేవిధంగా కందుకూరు శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ కోటిరెడ్డి నగర్ లో విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించి ఏదైనా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఫైర్ సిలిండర్ వినియోగ గురించి డెమో రూపంలో ప్రదర్శి%శీ% చారు.

# ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత.. ఎం ఎల్ ఏ ఇంటూరినాగేశ్వర రావు



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు ,17. నెలల కాలంలో 879. మంది లబ్ధిదారులకురూ7.2 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.పట్టణం లోని పాములు రోడ్ లో ఉన్న కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూఇప్పటివరకు 26. విడతలుగా, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం ఒక రికార్డు అన్నారు. 64. మందికిరూ 45.39 లక్షలు విలువైన చెక్కులను అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ సాధనకు ప్రత్యేకంగా అమరావతిలో సిబ్బందిని నియమించామని ఆయన చెప్పారు. పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వందలాదిమందికి.. కోట్లాది రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కందుకూరు నియోజకవర్గానికి కేటాయించిన సీఎం చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, ఆయనఈ సందర్భంగా ధన్యవాదాలనుతెలియజేశారు.వైసీపీ ప్రభుత్వం హయాంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు పేదలు నోచుకోలేద న్నారు. ఎల్ ఓ సి లు గంటల్లోనే ఇవ్వడం తమ ప్రభుత్వంలో జరుగుతుందని చెప్పారు గత ప్రభుత్వం విధ్వంసకర పాలనలో పోలీసు కేసులు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ తల్లికి వందనం స్త్రీ శక్తి పథకాలు పారదర్శకంగా అందరికీ అందిస్తున్న విధానం న భూతో న భవిష్యత్తని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారు తెలిపారు. ఇలాంటి సంక్షేమ ప్రభుత్వాన్ని ప్రజలు మరలా తిరిగి ఆశీర్వదించాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు.విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలను తెలియజేశారు.ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

బుధవారం సాయంత్రం కందుకూరు నియోజకవర్గం ప్రకాశం జిల్లాలో కలపనున్న నేపథ్యంలో దానికి కృతజ్ఞతా భావంతో అశేష ప్రజానీకం విజయోత్సవ మహా ర్యాలీలో పాల్గొని కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలను తెలియజేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హృదయపూర్వక అభినందనలునుతెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైనా ఎక్కువకాలం మనగలగాలంటే ..ప్రజల అభీష్టం మేరకు పరిపాలన చేయాలని ఆయన సూచించారు. వైకాపా ప్రభుత్వం ప్రజాభిస్టానికి వ్యతిరేకంగా వ్యవహరించడం వల్లే ప్రజా ఆగ్రహానికి గురైందన్నారు. గ్రామ సీమల అభివృద్దే ప్రధాన ధ్యేయంగా నేడు కందుకూరు పట్టణంలోని విప్పగుంట రోడ్డులో డి డి ఓ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. గ్రామ సీమల పటిష్టతకు 15.వ ఆర్థిక సంఘం నిధులు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ వ్యవస్థ పటిష్టతకు, ఆ శాఖ ఉద్యోగుల పదోన్నతుల కల్పనకు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. పవన్ పాలనలో ఈ శాఖ బలీయంగా మారిందన్నారు. ఐటీ మంత్రి లోకేష్ గారు కూడా ఆంధ్రప్రదేశ్ కు ప్రముఖ కంపెనీలు రావడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను గుర్తించి అందరూ కూటమి ప్రభుత్వానికి సహకరించాలని, ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా ,పట్టణ,మండల అధ్యక్షులు ధామల్లేశ్వరరావు, కృష్ణారెడ్డి, వివి పాలెం తెదేపా అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనరసింహం, చదలవాడ కొండయ్య, జన్నిర్ల నాగరాజు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్నా మానవతా సంస్థ





**పామూరు, డిసెంబర్ 4, క్రైం కౌంటర్** పామూరు లో మానవత్వం చాటుకున్న మానవతా సంస్థ సభ్యులు మరోసారి సేవా స్ఫూర్తి ప్రదర్శించారు. వైఎస్సార్ రోడ్డులో నివసించే పేద కుటుంబానికి చెందిన శ్రీరామ్ రవనమ్మ అనే వృద్ధురాలు మృతి చెందటంతో, ఆ కుటుంబం అంతక్రియలు నిర్వహించడానికి ఇబ్బంది పడుతోంది. విషయం తెలుసుకున్న మానవతా సభ్యులు ముందుకొచ్చి అంతక్రియలు నిర్వహించారు.అంతేకాక, బాధిత కుటుంబానికి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి, తమ సామాజిక బాధ్యతను మరొకసారి చాటుకున్నారు.కార్యక్రమంలో మానవతా సంస్థ చైర్మన్ కల్లూరి రామిరెడ్డి, అధ్యక్షులు వెండిదిండి వెంకటేశ్వర రెడ్డి, కోడూరు ప్రభాకర్‌రావు, ఏనుగు సుధాకర్ రెడ్డి, పందిటి అల్లూరయ్య, ఇమ్మడిశెట్టి సత్తిబాబు, జాజం శ్రీనివాసులు, నీరుకొట్టు నాయబ్ రసూల్, రామ్మూర్తి, మధు, మదన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగసాని హుస్సేన్ రెడ్డి జన్మదిన వేడుకలు





**పామూరు, డిసెంబర్ 4, క్రైం కౌంటర్** పామూరు మండలం వైసిపి పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పామూరు వైసిపి కార్యాలయం నందు భారీగా వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంతోమంది అభిమానులు కార్యకర్తలు, శ్రేయోభిలాషులు సామాజిక మధ్యమాల ద్వారా , ఫోన్ ల ద్వారా వైసిపి మండల పార్టీ గంగసాని హుసేన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కల్లూరి రామిరెడ్డి, చాంద్ బాషా(బుజ్జి భాయ్), బారా షరీఫ్,తవ్వ సాగర్ రెడ్డి ,జొన్నలగడ్డ గోవిందయ్య,శ్రీరామ్ శ్రీనివాసులు ,పాలిటి ప్రేమ్, మితికెన బాలకృష్ణ, నాగి రసూల్, షేక్ కాలేశా, పోతుల రమేష్, షేక్ రసూల్, చింతం బాలి రెడ్డి,గంధం చార్లెస్, వకుమళ్ళ కోటిరెడ్డి, నీరుకట్టు కొండలరావు, మంచికంటి మధు, పబ్బతి సూరి, గాజులపల్లి శ్రీనివాసులు రెడ్డి, కంచర్ల గురవయ్య, బడబగిన్ని రాజు, షేక్ నాగూర్ భాష, షేక్ రసూల్ ,మనం ప్రసాద్,కోట వెంకట కృష్ణా రెడ్డి ,పటాన్ రసూల్ ఖాన్, తాతిరెడ్డి నర్సారెడ్డి,సంగు రమణారెడ్డి , బోట్ల హజరత్ .తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 13న జాతీయ లోక్ ఆదాలత్...




**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా....**జాతీయ లోక్ అదాలత్ డిసెంబర్ 13వ తేదీన జరగబోయే సందర్భంగా మార్కాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ తరఫున మార్కాపురం కోర్టుల పరిధిలోని ఆరు మండలాల పోలీస్ అధికారులకు సమీక్ష సమావేశం జరిగినది .ఈ సమావేశమునకు ముఖ్య అధ్యక్షులు ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జి జె.కిషోర్ కుమార్ మరియు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి యం. బాలాజీ గార్లు మాట్లాడుతూ కక్షిదారులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకునేలా పోలీస్ అధికారులు తగిన చర్యలు చేపట్టవలసినదిగా తెలియజేశారు.ముఖ్యంగా గ్రామాల్లో ప్రజలు కక్షలు వీడి సామరస్య పూర్వకముగా తమ కేసులను రాజీ చేసుకుని, పల్లెలలో ప్రశాంత వాతావరణం నెలకొల్పవలసిన ఆవశ్యకతను తెలియజేశారు.ఇరు పార్టీలు పరస్పరం ఒకరి మీద మరొకరు ఆవేశంలో పెట్టుకున్న కేసులను రాజీ చేయడానికి ఈ జాతీయ లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు.....

## పదో తరగతి విద్యార్థులకు టెస్ట్ పేపర్లు పంపిణీ



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి లింగసముద్రం,**యు.టి.ఎఫ్ అకడమిక్ విభాగం ద్వార తయారు చేయబడిన యు.టి.ఎఫ్ టెస్ట్ పేపర్లను మండలంలోని స్థానిక కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, పెద్దపవని లోని భలేరావు పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థులు కల్లూరి ప్రభాకర్,రామిశెట్టి రంగారావు అందించడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో యు.టి.ఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యు.టి.ఎఫ్ ప్రచురణల విభాగం ముద్రించిన టెస్టు పేపర్లు 10వ తరగతి విద్యార్థులకు చాలా ఉపయోగంగా ఉన్నాయి అని, రాష్ట్రంలోని సీనియర్ మరియు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే వాటిని రూపొందించి అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. లింగసముద్రం హై స్కూల్ విద్యార్థులకు 90 పుస్తకాలను 7200 రూపాయలు వెచ్చించి అందిస్తున్న పూర్వ విద్యార్థి మరియు పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు కె.ప్రభాకర్ కి పెద్దపవని విద్యార్థులకు 75 పుస్తకాలను 6000 వేల రూపాయలు వెచ్చించి అందిస్తున్న పూర్వ విద్యార్థి రామిశెట్టి రంగారావుకి యు.టీ.ఎఫ్ లింగసముద్రం మండల శాఖ అభినందనలు తెలియజేసింది.వాటిని విద్యార్థులు ఉపయోగించుకొని అందరూ ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించింది.ఈ సందర్భం స్థానికు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి శెట్టి మాధవరావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రయోజనార్థం యు.టి.ఎఫ్ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ టెస్ట్ పేపర్స్ నుండి అధిక శాతం ప్రశ్నలు ఎస్.ఎస్.సి పరీక్షల్లో వస్తున్నాయని పేర్కొన్నారు. బి.జెడ్.పి.హెచ్.ఎస్.ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పి.వి.ఆర్. మధుసూదన్ రావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థి రాంశెట్టి రంగారావుకు అభినందనలనుతెలియజేస్తూ విద్యార్థులు వీటిని ఉపయోగించుకొని మంచి ఫలితాలు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ బాధ్యులు ఎం. ఎం.సుధాకర్ రావు,టి.సుధాకర్ రావు,యు. రవిబాబు,ఎన్.ఇమామ్,శ్రీనివాసులు,తిరుపతయ్య,గనివినేని రంగవల్లి,బి.శారద,ఎస్.శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## పశువుల పెంపకం దారులకు వరం.. గోకులం పథకం

### ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



**పామూరు, డిసెంబర్ 4, క్రైం కౌంటర్** పశువుల పెంపకం దారులకు గోకులం పథకం వరమని కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. కనిగిరి నియోజకవర్గంలో 2వ విడతగా 6.28 కోట్లతో 314 గోకులం షెడ్స్ మంజూరు భాగంలో గురువారం పామూరు మండలం కోడిగుంపల గ్రామంలో గోకులం షెడ్ కు వారు శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా పశువుల పెంపకం దారులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సబ్సిడీలు పొందవచ్చు అని, పశువుల ఆరోగ్యం, మేలు రకం ఉత్పత్తుల గురించి అవగాహన సంబంధిత అధికారులు కల్పించుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి జోసెఫ్ , ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, పామూరు మండల టిడిపి అధ్యక్షుడు బొల్లా నరసింహ చౌదరి, పామూరు మండల టిడిపి ఉపాధ్యక్షుడు అంచురి వెంకట్ రెడ్డి, కార్యదర్శి ఇర్రి కోటిరెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు పాలపర్తి రమణయ్య, మాలపాటి వెంకటేశ్వర రెడ్డి,అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామికి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన..

### యారవ రమా శ్రీనివాస్ (కనిగిరి ఏఎంసీ చైర్మన్)



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమం, సచివాలయం,దివ్యాంగుల, సీనియర్ సిటిజన్స్ సంక్షేమం, గ్రామ వాలంటీర్ల వ్యవహారాలు శాఖ మంత్రివర్యులు డా.డోలా బాల వీరాంజనేయస్వామి కి కనిగిరి వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## "కొండవీడు ఎక్స్ ప్రెస్: కొత్త టైమింగ్స్, కొత్త ప్రయాణ షెడ్యూల్!"




దక్షిణ మధ్య రైల్వే పరిధిలో యశ్వంత్ పూర్ నుంచి మచిలీపట్నం వరకు ప్రయాణించే కొండవీడు ఎక్స్ ప్రెస్ సమయాల్లో మార్పు జరిగింది. వివిధ కారణాల వల్ల ఈ మార్పు చేపట్టబడిందని సమాచారం అందింది.దక్షిణ మధ్య రైల్వే ఈ సవరించిన షెడ్యూల్‌ను ఈరోజు ప్రకటించింది. ఇప్పటివరకు కొండవీడు ఎక్స్ ప్రెస్ మధ్యాహ్నం 1.15కు యశ్వంత్ పూర్ నుంచి బయలుదేరేది, ఇప్పుడు అది ముందుకు జరిపి 12.45కు బయలుదేరేలా మార్చారు.కొండవీడు ఎక్స్ ప్రెస్ సవరించిన షెడ్యూల్ ప్రకారం, యశ్వంత్ పూర్ నుండి మధ్యాహ్నం 12.45కు బయలుదేరి, 1.05కు యలహంక, 2.10కు హిందూపూర్, 2.40కు పెనుకొండ, 3.01కు సత్యసాయి ప్రశాంతి నిలయం, 3.55కు ధర్మవరం, 4.33కు అనంతపురం, 5.28కు గుత్తి, 6.28కు డోన్, 7.03కు బేతచర్ల, 8.20కు నంద్యాల, 8.59కు గిద్దలూరు, 9.29కు కంభం, 9.59కు మార్కాపూర్ రోడ్, 10.24కు దొనకొండ, 12.24కి నరసరావుపేటలో ఆగనుంది.ఆ తర్వాత ఇది అర్ధరాత్రి 1.00కు గుంటూరు, తెల్లవారుజామున 2.50కు విజయవాడకు, 3.48కు మరో స్టాప్, మరియు 5.15కు మచిలీపట్నానికి చేరుకుంటుంది. కొత్త టైం టేబుల్ జనవరి 1 నుండి అమల్లోకి వస్తుందని దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. అందువల్ల, జనవరి నుండి ప్రయాణాలు చేయనివారు ఈ కొత్త షెడ్యూల్‌ను బట్టి తమ టికెట్లు బుక్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

# నేడు పాఠశాలల్లో మెగా పీటీఎం 3.0

తిరుపతి(విద్య), డిసెంబరు 4 జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో శుక్రవారం మెగా పీటీఎం (మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్) 3.0 జరగనుంది. జిల్లా సమగ్రశిక్ష, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. జిల్లాలో మొత్తం 2,323 పాఠశాలల్లో 3,68,422 మంది, 195 జూనియర్ కళాశాలల్లో 62,475 మంది చొప్పున 4,30,897 మంది విద్యార్థులు, వారు తల్లిదండ్రులు మెగా పీటీఎం సమావేశాలకు హాజరుకానున్నారు. డీఈవో కేవీఎన్ కుమార్ ఆధ్వర్యంలో పాఠశాలల్లోను, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలల్లోను ఏర్పాటు సాగుతున్నాయి. వీటి నిర్వహణకు ప్రభుత్వం పాఠశాలలకు రూ.44,93,250, కళాశాలలకు రూ.15 లక్షలు చొప్పున రూ.59,93,250 విడుదలచేసింది. విద్యార్థుల సంఖ్యనుబట్టి ఆయా పాఠశాలలకు, కళాశాలలకు నిధులను కేటాయించారు. ఇందులో భాగంగా పేరెంట్స్‌కు క్రీడా పోటీలు, విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలను




నిర్వహించనున్నారు. పిల్లల చదువు, నడవడిక, ప్రగతి గురించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించి, హెూలిస్టిక్ ప్రొగ్రెస్ కార్డులు అందించనున్నారు.

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com